కేసీఆర్‌పైనే ప్రజలకు విశ్వాసం

మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం

బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 26 : కేసీఆర్‌పై రాష్ట్ర ప్రజలకు విశ్వాసం ఉందని, కేసీఆర్ అంటేనే ఒక భరోసా అని, మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే ముచ్చటగా మూడోసారి సీఎం సీట్లో కూర్చునేది కేసీఆరే అని కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అయిందని, నూతన కలెక్టరేట్, సకల సౌకర్యాలతో ఆధునాతనంగా వంద పడకల ఆసుపత్రి, తల్లిబిడ్డల కోసం మాతాశిశు సంక్షేమ ఆసుపత్రి, డయాలసిస్ సెంటర్, రహదారుల నిర్మాణం, ప్రతి ఊరికి సెంట్రల్ లైటింగ్, ప్రతి వార్డుకో పార్కు, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, ఇంటింటికీ నల్లా ద్వారా మంచినీటి సరఫరా తదితర సౌకర్యాలను సమకూర్చామని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజలకు మంచినీటి సరఫరా కోసం రూ.44 కోట్లతో కొత్త పైపులైన్ నిర్మాణం, రూ.13 కోట్లతో సీసీ రహదారులు, రాజీవ్‌పార్క్ అభివృద్ధి, ముర్రేడువాగు వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ.35 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం, 12 వేల మందికి క్రమబద్ధీకరణ పట్టాలు, 1000 మందికి ఉచితంగా ఇండ్ల స్థలాల పంపిణీ చేశామని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రభుత్వం ఈ ఐదేళ్ళలో రూ.3వేల కోట్ల పనులను మంజూరు చేసిందని వివరించారు. పనిచేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మూడు గంటల కరెంట్ మాత్రమే ఇస్తుందని, అవినీతి, లంచాలు, బంధుప్రీతి, భూకబ్జాలు పెచ్చుమీరిపోతాయని, సామాన్యుడు బతకడానికే ఇబ్బందిపడాల్సి వస్తదని, కర్ణాటకలో ఇప్పటికే ప్రజలు అనేక రకాల ఇబ్బందులుపడుతున్నారని తెలిపారు. 24గంటలు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో, మూడు గంటల కరెంట్ ఇచ్చే స్కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలన్నారు. ప్రచారంలో పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి కోనేరు సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మితోపాటు వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు మాచర్ల రాజకుమారి, గుమ్మడెల్లి కళ్యాణి, పాలోజు సత్యనారాయణచారి, బండి నరసింహారావు, అజ్మీరా సుజాత, మాదా సత్యవతి, తొగరు రాజనళిని జయంతి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు దూడల బుచ్చయ్య, బీఆర్ఎస్ నాయకులు మాచర్ల శ్రీనివాస్, గుమ్మడెల్లి దుర్గ, అజ్మీరా పూర్ణ, మాదా శ్రీరాములు, మసూద్, దూడల కిరణ్ పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

లక్ష్మీదేవిపల్లి : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచ : నెహ్రూనగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ఇంటింటి ప్రచారం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

లక్ష్మీదేవిపల్లిలో బీఆర్ఎస్ యువ నాయకుల ప్రచారం

'గడప గడపకు వనమా'లో కౌన్సిలర్లు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 26 : కొత్తగూడెంలో 'గడప గడపకు వనమా' కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్లు వార్డుల్లో పర్యటించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. మూడోసారి అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ రూ.400, రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ, ఆసరా, దివ్యాంగుల పెన్షన్‌ను పెంపుదల, మహిళా స్వశక్తి గ్రూపులకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వనున్నట్లు వివరించారు. డమ్మీ ఈవీఎంలను తీసుకువచ్చి ఓటర్లకు అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు మెరె రూప, కేశంశెట్టి సుజాత, గుమ్మడెల్లి కళ్యాణి, బాలిశెట్టి సత్యభామ, సాహేరాబేగం, కూరపాటి విజయలక్ష్మి, వనచర్ల విమల, అప్జలున్నీషాబేగం, అజ్మీరా సుజాత, మాదా సత్యవతి, మాచర్ల రాజకుమారి, కొడగాని పరమేశ్, వేముల ప్రసాద్, నర్సింహారావు, లక్ష్మణ్, రుక్మాంగధర్ బండారి, శ్రీరాములు, పిల్లి కుమార్, వేణుగోపాల్, శ్రీనివాస రెడ్డి, విజయ్‌కుమార్, పాలోజు సత్యనారాయణచారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంఎ రజాక్, మహ్మద్ యూసుఫ్, సుందర్‌రాజు, బత్తుల శ్రీను, హైమద్, పిడుగు శ్రీను, కూరపాటి సుధాకర్, కోసున వాసు, అజ్మీరా పూర్ణ, దుర్గ, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో..

జూలూరుపాడు, నవంబర్ 26 : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ విభాగం జిల్లా నాయకుడు మోదుగు రామకృష్ణ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దళితుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. ఆయన వెంట నాయకులు చేపలమడుగు రామ్మూర్తి, ఏలకపల్లి నరేశ్ ఉన్నారు.

అశోక్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 26 : మండలంలోని అశోక్‌నగర్ పంచాయతీలో వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోరుతూ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కారు సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ, బాబూరావు, కొండలరావు, సంపత్, సంతోష్, సాగర్, రఘు, టింకు, రమ, సుభద్ర, గైతమి, లీల, విజయ, శిరీష, రజిని, రాణి, చిట్టెమ్మ, నరసింహారావు, సత్యవతి, సుజాత, రాధ, మమత, సరళ, శారద పాల్గొన్నారు.

పాల్వంచ పట్టణంలో..

పాల్వంచ, నవంబర్ 26 : పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో యువకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వనమా గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఆదివారం నెహ్రూ నగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు కాల్వ ప్రకాష్‌రావు, దాసరి నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జగ్గుతండా, నవభారత్, మసీద్ గుట్ట, సంజయ్‌నగర్ ప్రాంతాల్లో భూక్యా వీరన్న ప్రచారం చేశారు. ప్రశాంత్‌నగర్ కాలనీలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కార్యకర్తలు ప్రచారం చేశారు.

టీబీజీకేఎస్ ప్రచారం

రామవరం, నవంబన్ 26 : వనమాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో కార్మికవాడల్లో ఇంటింటి ప్రచారం చేశారు. గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎస్‌కే గౌస్, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, గడప రాజయ్య, సయ్యద్ సర్వర్, బాలేరు, రాజేష్, శంకర్‌బాబు, రాజా శేఖర్, చిరంజీవి, ప్రేమ్‌కుమార్, పోశం శ్రీను, భరత్, సంజీవరావు, కొప్పుల కుమార్, కమల్, బుక్క శ్రీనివాస్, జాడి ప్రసాద్, నరేశ్, నరసింహారావు, రమాకాంత్, లెనిన్, రమేశ్, గని, కవి రాజు, నరసింహారాజు, సైమన్, క్రాంతి, సన్నీ, హుస్సేన్, కొమరయ్య, అమర్‌లాల్ పాల్గొన్నారు.

గాజుల రాజంబస్తీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ సాహేరాబేగం, మాజీ కౌన్సిలర్ యూసుఫ్

జూలూరుపాడు దళితవాడలో ప్రచారం నిర్వహిస్తున్న రామకృష్ణ

పాల్వంచ మండలంలో..

పాల్వంచ రూరల్, నవంబర్ 26 : పాల్వంచ మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు. గ్రామ కూడళ్లలో యువతతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లి, అంబేద్కర్ నగర్, చర్చి ఏరియా తదితర ప్రాంతాల్లో ప్రచారం జరిగింది. చందూనాయక్, ఎడవల్లి నవీన్, వేముల రాజశేఖర్, జమ్ముల శేఖర్, నాగరాజు, హారాలాల్, అశోక్ పాల్గొన్నారు.

వనమాకు బీసీ సంఘం మద్దతు

పాల్వంచ, నవంబర్ 26 : కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న వనమా గెలుపు కోసం బీసీలందరూ కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ కోరారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం కొత్తగూడెం జిల్లా కమిటీ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకు మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఆదివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో బండి రాజుగౌడ్, పితాని సత్యనారాయణ, భూపతి శ్రీనివాసరావు, కటుకూరి రవి, గుమలాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.

సుజాతనగర్‌లో ఎన్నికల ప్రచారం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 26: సుజాతనగర్ మండలంలో తులసిరెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. లింగం సత్తిరెడ్డి, తాళ్ల గురువారెడ్డి, ఏరువా మురళీరెడ్డి, కీసర వెంకటేశ్వరరెడ్డి, పాతర్లపాటి కృష్ణ, కసనబోయిన నరసింహారావు, చెన్నబోయిన రవి, జంగిలి వెంకన్న, బాబు, రాంబాబు, వేముల రాము, చెన్నబోయిన హరీశ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ సభలు

పాల్వంచ రూరల్, నవంబర్ 26 : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సభలు జరిగాయి. ఈ సభల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వనమా మనవరాలు వనమా అలేఖ్య ఓటర్లను కోరారు. నాగారంతోపాటు పలు గ్రామాల్లో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సభల్లో మండల పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీరామూర్తి, వనమా మనవరాళ్లు వనమా హర్షిణి, మనీషా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616